# కర్నూలు । నంద్యాల
# వార్త

ll ఆగస్టు 2025 సోమవారం పేజీలు 4


## భక్తుల రద్దితో.. శ్రీశైలక్షేత్రం..!



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు10, ప్రభాతవార్త**

అష్టధశ శక్తిపీఠం, ద్వాదశ జ్యోతిర్లంగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని పోటేత్తిపోయాయి. భక్తులతో శ్రీగిరి క్షేత్రమంతా జనసందోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలం తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహాదారులన్ని వాహానాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యాస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. ఈ నేపధ్యాంలో ఆలయ పురవీధులన్ని భక్తుల సందడి నెలకొంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్‌లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు. ఎక్కడ చూసిన భక్తులు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహాణాధికారి యం. శ్రీనివాసరావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.

## సైబర్‌నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– ఎస్ఐ తిరుపాలు**

**పగిడ్యాల, ఆగస్టు 10, ప్రభాతవార్త**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ బ్రహ్మణ కొట్కూరు ఎస్ఐ ముచ్చుమర్రి ఇన్‌చార్జ్ ఎస్ఐ తిరుపాలు అన్నారు. ఆత్మకూరు డిఎస్పీ, నందికొట్కూరు సిఐ ఆదేశాలమేరకు ఆదివారం తెల్లవారు జామున పగిడ్యాలలో కార్డన్ చర్చి నిర్వహించారు. రౌడీషీటర్ల ఇండ్లను సోదా చేశారు. బెల్టుషాపులను నిర్వహిస్తున్నవారి ఇండ్లను తనిఖీ చేశారు కానీ ఏలాంటి మద్యం సీసాలు దొరకలేదు. అదేవిధంగా నెంబరు ప్లేట్‌లేని 12 ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా బస్టాండులో ప్రజలను ఉద్దేశించి ఎస్ఐ తిరుపాలు మాట్లాడుతూ నెంబరు ప్లేట్‌లేకుండా వాహనాలను తిప్పరాదనీ, అదేవిధంగా హెల్‌మెట్ లేకుండా ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్‌మెట్ వినియోగించాలన్నారు. నిబందనలకు విరుద్దంగా వ్యవహరించిన వారిపట్ల చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాలు తరచుగా జరుగుతున్నాయనీ, వాటిపట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వుండాలన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘావుంచామనీ మీకదలికలు ఎప్పటికప్పుడు నిముషాల్లో తమకు సమాచారం అందుతుందనీ, ఏమి చేసినా ఎవ్వరికి తెలియదనీ తప్పిదాలకు పాల్పడినట్లైతే పప్పులో కాలేసినట్లేనన్నారు. రౌడీషీటర్లు సత్‌ప్రవర్తనతో నడుచుకోవాలనీ ఎస్ఐ తిరుపాలు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపాలుతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# దోమల.. విజృంభణ..!



- ప్రబలుతున్న విష జ్వరాలు..అల్లాడుతున్న పల్లె ప్రజలు..
- ఫాగింగ్ చేయని అధికారులు..వ్యాధుల బారిన పడుతున్న గ్రామీణులు..
- జిల్లా అంతటా ఇదే పరిస్థితి..

కోసిగి, ప్రభాతవార్త :



"వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. మారిన వాతావరణం, అధ్వాన పారిశుద్ధ్యంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు..టైఫాయిడ్, మలేరియా లాంటి విష జ్వరాలు ఒకదాని తరువాత ఇంకొక్కటి దాడి చేస్తుండడంతో ప్రజలు విలవిల లాడుతున్నారు..పగలు, రాత్రి అనే తేడా లేకుండా మనుష్యులపై దాడి చేసి రక్తాన్ని పీల్చేస్తున్నాయి..విష జ్వరాల భయంతో చీకటి పడితే ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు ప్రజలు హడలి పోతున్నారు"..

**కోసిగి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** అసలే వర్షాకాలం.. ఒకవైపు ప్రభుత్వం సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పదే పదే చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఆచరణ శూన్యం.. గ్రామాల్లో పారిశుద్ధ్యం నెలకోవడంతో దోమల బెడద ఎక్కువగా ఉంది.. చీకటి పడితే చాలు రోడ్లపై నిలబడిన వారిపై ముసురుకుని ఒక్క నిమిషం కూడా నిలబడలేని పరిస్థితులు కల్పిస్తున్నాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.. ముఖ్యంగా ఈ దోమల వల్ల చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో పాటు, జలుబు, దగ్గుతో ప్రజలు అల్లాడి పోతున్నారు.. అంతేకాక మరి కొందరికి రక్త కణాలు తగ్గి డెంగీ లాంటి విష జ్వరాలు ప్రబలుతున్నాయి..

**మొక్కుబడిగా పారిశుద్ధ్య పనులు:**

జిల్లాలో మొత్తం 970 గ్రామ పంచాయతీలున్నాయి.. ప్రతి పంచాయతీలలో దోమలు దండయాత్ర చేస్తున్నా అధికారులు మాత్రం నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి.. దోమల దండయాత్రతో ప్రజలు మలేరియా, టైఫాయిడ్ వ్యాధుల బారిన పడుతున్నప్పటికి ప్రాణాల రక్షణ విషయంలో జిల్లా స్థాయి అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని, ఓ పక్క వర్షం మరోపక్క ఎక్కడ పడితే అక్కడ బురదతో రోడ్ల పక్కన వర్షపు నీరు నిలిచిపోవడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి దోమలు విజృంభిస్తున్నాయని గ్రామీణులు వాపోతున్నారు.. ఇక మలేరియా జ్వరాలను అదుపు చేసేందుకు ఎంతగా శ్రమిస్తున్నా ప్రతి ఏటా వేలాది మలేరియా కేసులు, పదుల సంఖ్యలో డెంగీ కేసులు నమోదవుతూనే ఉన్నాయి..

**ఏటా వణికిస్తున్న మహమ్మారులు:**

మలేరియా, టైఫాయిడ్, డెంగీలాంటి ప్రాణాంతకర వ్యాధులు ప్రతి ఏటా వర్షాకాలంలో జిల్లాను వణికిస్తున్న మహమ్మారులు.. ఈ వ్యాధుల బారిన పడితే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవించాల్సి ఉంటుంది.. ఎందుకంటే ఎంతటి అత్యవసర వైద్యం అందించినా డెంగీ జ్వరం బారిన పడిన వారిలో 5 శాతం నుంచి 20 శాతం వరకు మంది మృత్యువాత పడుతున్నారు.. వైద్య సేవల కంటే రోగాన్ని ముందే నివారించేందుకు దోమల నిర్మూలనే మంచి మందు అని వైద్యులు చెబుతున్నారు.. డెంగీతో పాటు మలేరియా, టైఫాయిడ్ తదితర 25 రకాల వ్యాధులు దోమల వల్లే సోకుతున్నాయి.. అందువల్ల ప్రజలకు అవగాహన కల్పించడం, పరిసరాల పరిశుభ్రత పాటించాల్సిన చైతన్యం తీసుకురావాలి.. ముఖ్యంగా జ్వరాలకు గ్రామాల్లో మాత్రలు ఇచ్చే నాధుడే కరువయ్యాడని, వైద్య సిబ్బందితో పాటు ఆశా వర్కర్లు కూడా కనిపించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి..

**ఇళ్ల తలుపులు వేసుకోవాల్సిందే:**

సాయంత్రం ఆరు గంటలు అయితే ఇంటి తలుపులు మూసివేయాల్సిందే.. ఏ మాత్రం అజాగ్రత్త వహించినా దోమలు దండయాత్ర చేస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు.. దోమల నియంత్రణకు వినియోగించే కాయిల్స్, లిక్విడ్స్ ఏమాత్రం ప్రభావం చూపలేక పోతున్నాయి..ఇంటికి ఎవరైనా వస్తే తలుపులు తీసేందుకు ఇంటివారు జంకుతున్నారని, ఒకవేళ బంధువులు వస్తే తలుపు తీసి వెంటనే మూసివేస్తున్నట్లు తెలుపుతున్నారు.

• వివరాలు 2లో

## ఆదోనిలో రాపిడ్ యాక్షన్ బలగాల కవాతు..!

**– డీయస్పీ హేమలత ఆధ్వర్యంలో కవాతు నిర్వహించిన రాపిడ్ యాక్షన్ బలగాలు**

**ఆదోనిటౌన్, ఆగస్టు10, ప్రభాతవార ;** ఆదోని పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆదివారం కవాతు నిర్వహించారు. ఆదోని డీయస్పీ హేమలత, సీఐలు శ్రీరామ్, రామలింగమయ్యల ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పట్టణంలోని భీమాస్ సర్కిల్, బంగారు బజార్, వన్‌టౌన్, శ్రీనివాసభవన్ ఆయా ప్రాంతాల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీయస్పీ హేమలత మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు కూడా పనిచేస్తాయన్నారు. ప్రజలు ధైర్యంగా ఉండాలన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పోలీసులకు రాపిడ్ యాక్షన్ బలగాలు సహకరిస్తాయన్నారు. ఈ కవాతులో రాపిడ్ యాక్షన్ బలగాలు, పోలీసులు పాల్గొన్నారు.





## పట్టణ గ్రంథాలయం..
# కథ ముగిసిందా..!?

**- కేసులతో చిరు ఉద్యోగులు బలి కావాలా..**
**- పాలకులు సమర్థిస్తున్నారా**

**పట్టణంలోని గ్రంథాలయం కథ ముగిసిందా.. ఆక్రమణలకు గురి కావడాన్ని పాలకులు సమర్థిస్తున్నారా.. కేసులతో చిరు ఉద్యోగులు బలికావలసిందేనా అనే ప్రశ్నలు గ్రంథాలయ శ్రేయోబిలాసుల నుండి వెలువడుతున్న ప్రశ్నలకు జవాబు ఇచ్చేదెవరు అనే చర్చ పట్టణంలో జోరుగా సాగుతున్నది.**

**నందికొట్కూరు, ఆగష్టు 10, ప్రభాతవార్త:** పట్టణ నడిబొడ్డున దాదాపు 90ఏళ్ళు క్రితం అప్పటి గ్రామ పెద్దలు ప్రజలకు విజ్ఞానాన్ని పెంపొంధించేందుకు, పాఠకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ దాతలు ఇచ్చిన 0.45 సెంట్ల భూమిలో కొంత బాగంలో గ్రంథాలయం నిర్మించి మిగిలిన భూమి గ్రంథాలయ అభివృద్ధి కోసం ఏర్పాటు చేశారు. అప్పటి నుండి గ్రంథాలయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఎంతో మంది ఉన్నత స్థాయికి చేరుకొని స్థిరపడ్డారు. నిత్యం కిటకిటలాడే భవనం శిథిలావస్తకు చేరుకోవడంతో అద్దె భవనంలో ఏర్పాటు చేశారు. దాదాపు 60 వేలు జనాభా కలిగిన పట్టణంలో ఇరుకు భవనంలో వేల రూపాయలు పోసి అద్దె చెల్లిస్తున్నారు. గ్రంథాలయ స్థలాన్ని కొంత మంది ఆక్రమించడంతో గ్రంథాలయ నిర్వాహకులు కోర్టును ఆశ్రయించి స్థలాన్ని గ్రంథాలయానికి చెందినదిగా కోర్టు తీర్పు అనుకూలంగా వచ్చింది. ఆక్రమణదారులు మాత్రం గుడిసెలు వేసుకొని ఇటీవలే ఇళ్ళ నిర్మాణాలు చేపట్టారు. ఇంత జరుగుతున్న గ్రంథాలయ జిల్లా ఉన్నతాధికారులు కాని పాలకవర్గం కాని దీనిపై దృష్టి సారించక పోవడంతో ఆక్రమణదారుల నుండి వచ్చే బెదిరింపులు, కేసులతో గ్రంథాలయంలో పనిచేసే చిరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. పెద్ద ఎత్తున పట్టణంలోని ప్రజల నుండి పాఠకులు నుండి సంతకాల సేకరణ చేసి గ్రంథాలయాన్ని కాపాడండి పెరిగిన జనాభాకు తగ్గట్టుగా గ్రంథాలయ నూతన భవనం నిర్మించండి, ఆక్రమణదారుల నుండి గ్రంథాలయ భూమిని కాపాడండి, అంటూ జిల్లా గ్రంథాలయ కమీషనర్‌కు, గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు వినతి పత్రాలు పంపిన పట్టించుకునే వారే లేరని గ్రంథాలయ శ్రోభిలాసులు తెలిపారు. ఇప్పటికైన నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య స్పందించి గ్రంథాలయానికి ఏర్పడిన సమస్యను తొలగించి గ్రంథాలయాభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని పాఠకులు, గ్రంథాలయ శ్రోభిలాసులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

## పూర్వ విద్యార్థులు పాఠశాలను అభివృద్ధి చేయాలి : జిల్లా కలెక్టర్



**కర్నూలు, ఆగస్టు 10, ప్రభాతవార్త :** భవిష్యత్ లో విద్యార్థులు ఎక్కడ స్థిరపడిన తమ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా తెలిపారు. ఆదివారం ఓర్వకల్లు మండలం కాల్వ బుగ్గ ఏ. పి. రెసిడెన్షియల్ స్కూల్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనం చదివిన పాఠశాల నుండి ఏ స్థాయిలో స్థిరపడినం, ఆ విధంగా స్థిరపడాలంటే ఏ విధంగా చదవాలి అని చెప్పేందుకు ఇటువంటి రోజు చాలా ఉపయోగపడుతుందన్నారు.. అప్పటి సమయంలో పాఠశాలలో కాంపౌండ్ ఉండేది కాదని తను పంచాయతీ రాజ్ డైరెక్టర్‌గా గా ఉన్న సమయంలో 50 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ నిర్మించడం జరిగిందన్నారు... అదే విధంగా ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం కొరకు 15 లక్షల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగిందన్నారు..అదే విధంగా సిల్వర్ జూబ్లీ కళాశాల కి సంబంధించిన ప్లే గ్రౌండ్ కొరకు 33 లక్షల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగిందన్నారు..పీఎం శ్రీ కింద 14 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందులో 12 కోట్ల రూపాయల పనులను కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు.. సాంఘిక సంక్షేమ వసతి గృహాలు అన్ని కూడ మరమతుల కొరకు 8 కోట్ల రూపాయలను శాంక్షన్ చేయడంతో పాటు 90 శాతం పనులు కూడా పూర్తయ్యాయి అన్నారు.. అదే విధంగా బీసీ సంక్షేమ గృహాల మరమ్మతులకు ఎంపీ లాడ్స్ కింద కోటి రూపాయలు, డి ఎం ఎఫ్ కింద 50 లక్షల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగిందన్నారు..ఇక్కడ ఉన్న ప్లే గ్రౌండ్ కి సంబంధించిన లెవెలింగ్ పనులకు 30 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు.. అదే విధంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సోలార్ రూఫ్ ఏర్పాటు చేయడంలో భాగంగా మొదటగా ఈ పాఠశాలలోనే 26 లక్షల రూపాయలతో సోలార్ రూఫ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.. గ్రీన్ కో కంపెనీ ఆధ్వర్యంలో జగన్నాథ గట్టు వద్ద క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పేషెంట్ ల కొరకు వచ్చిన అటెండెంట్ కొరకు హాల్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన సందర్భంగా తన సహ విద్యార్థులు, టీచర్లు, ఉపాధ్యాయులతో సమావేశం అయి, అప్పటి జ్ఞాపకాలను, అనుభవాలను కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.. అనంతరం ఆ పాఠశాలలో వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, ప్రోత్సాహక బహుమతులను కలెక్టర్ అందచేశారు.. కార్యక్రమంలో డిఈఓ శామ్యూల్ పాల్, తదితరులు పాల్గొన్నారు.





# తేళ్ల ఉత్సవాలను చూస్తొద్దాం.. రండి..!

**- నేడే శ్రీ కొండల రాయుడి ఉత్సవాల పండుగ**

**ఎప్పుడేప్పుడా.. అనుకుంటూ..ఎదురుచూసే తేళ్ల పండుగ వచ్చేసింది. ఎంతో కాలం నుంచి సంప్రదాయంగా వస్తున్న శ్రీ కొండలరాయుడి ఉత్సవాలుకు విశిష్టత ఉన్న విషయం తెలిసిందే. భారతీయ సంస్కృతికి సంప్రదాబద్ధంగా జరిగే పండగలు వచ్చాయంటే ప్రజలంతా దేవుళ్లకు ఎంతో నిష్టతో చేసిన వంటలతో పెట్టిన నైవేద్యం అందించడం సహజంగా వస్తున్న విషయం తెలిసిందే.**





**కోడుమూరు, ఆగష్టు 10, ప్రభాతవార్త ః** కోడుమూరు పట్టణ శివారు ప్రాంతంలో కొండపైన వెలిసిన శ్రీ కొండల రాయుడు సన్నిధిలో స్వామికి తేళ్లతో నైవేద్యం అందించడం ఒక ప్రత్యేక. అందుకే స్వామి దర్శనానికి వచ్చే భక్తులు తప్పని సరిగా తేళ్లను పట్టుకొని దేవుని ముందుంచడం అనావాయితీగా వస్తోంది. అందుకే భక్తులంతా తేళ్ల కోసం పోటీ పడడం ఇక్కడి ఆచారంగా వస్తున్న విషయం తెలిసిందే. ప్రతి ఏటా ఇక్కడ జరిగే తేళ్ల పండుగ ఉత్సవాలకు ఎంతో ప్రధాన్యత సంతరించుకోవడంతో భక్తులు స్వామి సన్నిధికి భారీగా తరలొస్తారు. ప్రతి ఏటా శ్రావణ మాసోత్స వాల సందర్భంగా మూడవ సోమవారం జరిగే ఉత్సవాలకు నిర్వాహకులు రామ మనోహారరెడ్డి సర్వం సిద్ధం చేశారు. కోడుమూరు పట్టణ శివారుల్లో కొండపైన వెలసిన శ్రీ కొండల రాయుడు సన్నిధి దగ్గర జరిగే ఉత్సవాలకు ఎంతో ప్రధాన్యత సంతరించుకున్న విషయం తెలిసిందే. తేళ్లతో స్వామికి నైవేద్యంగా ఉంచితే కోర్కెలు ఫలిస్తాయని ఇక్కడికి వచ్చే భక్తులకు అపారమైన నమ్మకం ఉంది. ఆ నమ్మకం తోనే ప్రతి ఏటా ఈ కొండపై జరిగే తేళ్ల పండుగ ఉత్సవాలకు వచ్చే భక్తులు వారి కోర్కెలను దేవునితో మోం పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అందుకే భక్తులు కొండల రాయుడి ఉత్సవాలకు వచ్చే భక్తులంతా వారి కోర్కెలను తీర్చుకునేందుకు కొండపైన ఉన్న రాళ్ల కింద ఉండే తేళ్లను పట్టుకునేందుకు పోటీ పడతారు. అయితే ఇక్కడ లభించే తేళ్లను పట్టుకున్నా .. వారిని కుట్టవు.. కుట్టినా వాటికి విషం ఉండదని ... అదే ఇక్కడి దేవుని మహిమగా చెప్పుకోవడం భక్తుల అపారమైన.. నమ్మకం. ఈ శ్రావనమాసోత్స వాల ఉత్స వాలల్లో సమయంలోనే ఇక్కడ లభించే తేళ్ల ప్రమాదం కాదనే దేవుని మహిమని కూడా చెప్పు కుంటున్నారు. ఇలా ఎంతో భక్తి బావం చాటుకుంటున్న తేళ్ల పండుగ ఉత్సవాలను వీక్షించేందుకు భక్తు లంతా కొండపైకి ఎక్కి కొండల రాయుడుని దర్శించుకోనున్నారు.

## అనంతపురం-నంద్యాల
# బార్డర్ రోడ్డు కోత..!

**– నంద్యాల – తాడిపత్రి రాకపోకలు బంద్**

**కొలిమిగుండ్ల, ఆగష్టు 10, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండలంలోని రాయల్టీచెక్ పోస్టు వద్ద నంద్యాల అనంతపురం బార్డర్‌లో ఉన్న ప్రత్యామా న్యయ రోడ్డు బ్రిడ్జి వేస్తున్నందున దీంతో పక్కన ప్రత్యామ్నాయ రోడ్డు వేశారు. ఆదివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి రోడ్డు తెగిపోవడం వల్ల బనగానపల్లె, తాడిపత్రి, జమ్ములమడుగు-వయా కొలిమిగుండ్ల తాడిపత్రి, ఆళ్లగడ్డ వయ కొలిమిగుండ్ల వెళ్లె ప్రయాణికులకు రోడ్డు కోతకు గురికావడంతో చాల ఇబ్బందులు పడాల్సి వసో ్తందని సాయంత్రం నుండి రాకపోకలు జరిగేవిధంగా చర్యలు తీసుకున్నారని ప్రయాణికులు తెలియజేశారు.



# ఇక బస్టాండ్లు, రైల్వేస్టేషన్‌లలో దోమల బెడద తీవ్రంగా ఉంది..

**అందుబాటులో లేని వైద్య సిబ్బంది:-**

**(మొదటి పేజీ తరువాయి ) :** వైద్య సిబ్బంది తమకు కేటాయించిన సబ్‌సెంటర్లకు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో కూడా తెలియదని ప్రజలు ఆరోపిస్తున్నారు..జ్వరం వస్తే మాత్రలు ఇచ్చే వారే ఉండరని గ్రామాల్లోని ప్రజలు ఆరోపిస్తున్నారు.. సాయంత్రం 4 గంటల వరకు ఆరోగ్య సబ్‌సెంటర్‌లో ఉండాల్సిన ఆరోగ్య సిబ్బంది మధ్యాహ్నం 12 గంటలు దాటితే కనిపించరని, ముఖ్యంగా సచివాలయాల్లో ఉండే ఎఎన్ఎంలు అసలు గ్రామాలు సందర్శించడం లేదని, కనీసం సచివాలయాలకు కూడా రాని పరిస్థితి ఉందని వాపోతున్నారు.. గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్థవ్యస్తంగా ఉందని, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని, దీంతో రోగాలు ప్రబలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు..

**దోమల నివారణే మార్గం:-**

విష జ్వరాల ప్రబల కుండా వీటి నివారణకు దోమల నిర్మూలనే మార్గం.. పారిశుద్ధ్యాన్ని పెంపొందించు కోవడానికి ప్రజలను చైతన్య పరచాలి.. పారిశుద్ధ్యం మెరుగైతే దోమలు తగ్గుతాయి. డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలి.. నీటి నిల్వల్లో దోమల లార్వాలను నాశనం చేయాలి.. మలాథియన్ స్ప్రే, ఫాగింగ్ జరిపించాలి.. బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయకుండా వారికి అవగాహన కల్పించడంతో పాటు వీధుల్లో చెత్త, చెదారాలు వేయకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి..

# బెలూం గుహల.. అందాలు..!

**ఆంధ్రప్రదేశ్ రాయలసీమలోని నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలో మండల కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. భారత ఉపఖండంలో మేఘాలయ గుహల తరువాత ఇవే రెండవ అతిపెద్ద గుహలుగా భావిస్తున్నారు.ఇప్పుడు కనుమరుగైన చిత్రావతి నది వల్ల నిత్యం ఉండే భూగర్భ జలాల ప్రవాహం వల్ల కొన్ని వేల సంవత్సరాల కాలంలో సహజంగా ఏర్పడిన గుహలు ఇవి. ఇవి ఎర్రమల ప్రాంతంలోని సున్నపురాతి నిల్వలలో ఏర్పడిన గుహల సముదాయంలో భాగం. ఈ సముదాయంలోని మరి కొన్ని గుహలు బిళ్ళ సురగం, సన్యాసుల, యాగంటి, యెర్రజరి, ముచ్చట్ల చింతమాను గుహలు. ఒక అంతర్జాతీయ పర్యాటక ప్రదేశంగా అలరారే ప్రత్యేకతలు ఎన్నో బెలూం గుహల సొంతం. పొడవైన సొరంగమార్గాలు, జాలువారే శిలాస్ఫటికాలు, రకరకాల శిలాకృతులు, అడుగడుగునా అబ్బురపరిచే అద్భుతాలు బెలూం గుహల ప్రత్యేకత. ముఖద్వారం కంటే 46 మీ. లోతున ఉండే పాతాళగంగ ఈ గుహల్లోకెల్లా లోతైన ప్రదేశం.ఈ గుహల మొత్తం పొడవు 3,229 మీ.**




**చరిత్ర :** బెలూం గుహలు పది లక్షల సంవత్సరాల క్రితం ఏర్పడినవని నిపుణుల అభిప్రాయం.సా.శ..పూ. 4,500 సంవత్సరాల ప్రాంతంలో అక్కడ మానవుడు నివసించినట్లు గుహల్లో లభించిన మట్టిపాత్రల ద్వారా తెలుస్తోంది. 1884లో మొదటిసారిగా రాబర్ట్ బ్రూస్ ఫూట్ అనే ఆంగ్లేయుడు బెలూం గుహల ఉనికి గురించి ప్రస్తావించాడు.తరువాత దాదాపు ఒక శతాబ్దం వరకు వాటి గురించి ఎవరి ద్వారా ప్రస్తావన జరగలేదు. 1982లో డేనియల్ గెబావర్ నాయకత్వంలో గుహలకు సంబంధించిన జర్మన్ నిపుణుల బృందం వీటిని సందర్శించి, పరిశీలించింది. బెలూం గుహల ఉనికి గురించి ఈ బృందం ద్వారానే బయటి ప్రపంచానికి ప్రముఖంగా తెలిసిందని చెప్పవచ్చు. ఈ బృందానికి రామస్వామిరెడ్డి, చలపతిరెడ్డి, మద్దులేటి అనే ముగ్గురు స్థానికులు సహకరించారు. 1988లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీన్ని రక్షిత స్థలంగా ప్రకటించింది. 2002 ఫిబ్రవరి నుంచి బెలూం గుహలను



సందర్శించడానికి ప్రజలను అనుమతించారు.అప్పటినుంచి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఈ గుహలను, చుట్టుప్రక్కల ప్రాంతాలను అభివృద్ధి పరుస్తోంది. 1985లో బెలూం గుహలను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనపరచుకుంది. 1999లో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ అధీనంలోకి వచ్చిన ఈ గుహలలో పర్యాటకుల కోసం 1.5 కిలోమీటర్ల దూరం వరకు సిమెంట్, స్లాబ్ రాళ్ళతో నడవటానికి అనుకూలంగా దారి నిర్మించారు.

గుహల అభివృద్ధి, విశేషాలు

సహజత్వానికి లోపం రాకుండా బెలూం గుహల అందాలు ద్విగుణీకృతమయ్యే విధంగా విద్యుత్ దీపాలను అమర్చారు. దిగుడు బావి మాదిరిగా ఉన్న ప్రవేశద్వారాన్ని పూర్తి రూపురేఖలు మార్చేసి, భూమికి 20 మీటర్ల అడుగున ఉన్న గుహల్లోకి వెళ్లేందుకు మెట్లు నిర్మించారు. గుహల లోపల పర్యాటకులు ఆక్సిజన్ కోసం ఇబ్బంది పడకుండా ఉండేందుకు లోపలికి గాలిని పంపే ఆక్సిజన్ బ్లోయర్లు ఏర్పాటుచేశారు . గుహల్లోపల ఫౌంటెన్, కృత్రిమ కొలను ఏర్పాటు చేయటంతో, గుహలు మరింత అందాన్ని సంతరించుకున్నాయి. 2002లో బెంగళూరులో నిర్వహించిన పర్యాటకం అండ్ ట్రావెల్ ఫెయిర్‌లో బెలూం గుహలు అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా నిలిచాయి.గుహల అభివృద్ధికి గానూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థకు 2003లో భారత ప్రభుత్వం నుంచి నేషనల్ పర్యాటకం పురస్కారం లభించింది.

లూం గ్రామ సమీపంలో గల చదునైన వ్యవసాయ భూమి అడుగున ఈ గుహలు ఉన్నాయి. ఈ గుహలకు దిగుడు బావి వంటి మూడు దారులు ఉన్నాయి. మధ్యలో ఉన్న దారి గుహల్లోకి ప్రవేశ ద్వారంగా ఉపయోగపడుతోంది. ఈ గుహల్లోకి వెళ్లేదారి బిలంలా ఉంటుంది. దాంతో వీటిని బిలం గుహలుగా పిలిచేవారని, అదే పేరు కాలక్రమంలో బెలూం గుహలుగా మారిందని భావిస్తున్నారు. బెలూం గుహలు విశాఖపట్నం జిల్లాలోని బొర్రా గుహల కంటే పొడవైనవి. వీటిలో పొడవాటి మార్గాలు, విశాలమైన ఛాంబర్లు, మంచినీటి గ్యాలరీలు మొదలైనవి ఉన్నాయి. గుహల పైకప్పు నుంచి కిందికి వేలాడుతున్న స్ఫటికాల వంటి శిలాకృతులను స్టాలక్ టైట్‌లని, కింది నుంచి మొలుచుకొని వచ్చినట్లు కనపడే ఆకృతులను స్టాలగ్ మైట్‌లని అంటారు. వీటి రకరకాల ఆకారాలను బట్టి, స్థానికులు వీటికి కోటిలింగాలు, మండపం, సింహద్వారం, పాతాళగంగ వంటి పేర్లు పెట్టి పిలుస్తున్నారు. సహజసిద్ధంగా ఏర్పడిన శివలింగం పర్యాటకులను భక్తిభావంలో ముంచుతుంది.







**చారిత్రక ప్రాముఖ్యత**

ఈ గుహల్లో ప్రచీన కాలంలో జైన, బౌద్ధ భిక్షువులు నివసించేవారనడానికి ఆధారాలున్నాయి. ఇక్కడ లభ్యమైన బౌద్ధమత అవశేషాలను అనంతపురంలోని మ్యూజియంలో ఉంచారు. బౌద్ధశకానికి పూర్వం నాటి పాత్రలు కూడా లభించగా అవి సా.పూ.4500 నాటివని ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) గుర్తించింది.

**జీవశాస్త్ర విశేషాలు**

అంధ్రాకాయిడ్స్ వర్గానికి చెందిన ఒక కొత్త ఆంత్రపాడ్‌ను పాతాళగంగ చేంబర్లో గుర్తించారు. కంటికి కనపడని ఈ చిన్న జీవికి అంధ్రాకాయిడ్స్ గెబావరి అనే పేరు పెట్టారు.గుహల్లోని ముఖ్య భాగాలు

సింహద్వారం శిలాస్ఫటికాలతో సహజంగా ఏర్పడిన సింహం తల ఆకారంలోని తోరణం

కోటిలింగాల గది ఇక్కడ వేల కొద్దీ శిలాస్ఫటికాలు శివలింగాల ఆకృతిలో ఏర్పడి చూపరులను అబ్బురపరుస్తాయి. గుహ పైకప్పు నుంచీ, కింద నుంచీ పెరిగిన శిలాస్ఫటికాలు కలుసుకుని ఏర్పడి స్తంభం ఒకటి ఇక్కడ ఉంది.

పాతాళగంగ ఇది నిత్యం ప్రవహిస్తూ భూగర్భంలోకి వెళ్ళిపోయే చిన్న ఏరు. ఇది ఆగ్నేయం నుంచి వాయవ్య దిశకు ప్రవహిస్తుంది. గుహలకు 2 కి.మీ దూరంలో ఉన్న బెలూం ఊరిలోని ఒక బావి వద్దకు ఈ పాతాళగంగ ప్రవహిస్తుంది అని నమ్మిక.

సప్తస్వరాల గుహ ఇక్కడి శిలాస్ఫటికాలని కర్రతో కానీ వేళ్ళతో కానీ మీటినప్పుడు సంగీతం లాగా వినిపిస్తుంది. దీన్ని 2006లో పర్యటకులకు అందుబాటులోకి తెచ్చారు. ధ్యానమందిరము ఇది ప్రవేశద్వారం దగ్గర్లో ఉంటుంది. ఇక్కడి ఒక ఆసక్తిదాయక అంశం తలగడతో పాటు ఉన్న మంచం ఆకారం. ఇక్కడ ప్రాచీన కాలంలో ఋషులు ఉండేవారని స్థానిక **కథనం.**

ఈ ధ్యానమందిరాన్ని బౌద్ధ భిక్షువులు ఉపయోగించేవారు. అప్పటి అవశేషాలు ఎన్నో ఇక్కడ లభ్యం కాగా అవి ఇప్పుడు అనంతపురం లోని మ్యూజియంలో ఉన్నాయి. వేయి పడగలు ఇక్కడి శిలాస్ఫటికాల కూర్పు నాగు పాము పడగను తలపిస్తుంది. పైకప్పు నుంచి వేలాడే శిలాస్ఫటికాలు వేల నాగుపాములు పడగలు విప్పాయా అన్నటు ఉంటాయి.

మర్రిచెట్టు గది ఈ ప్రదేశం ఒక పెద్ద స్తంభంతో, పైనుంచి వేలాడే శిలాఫటికాలతో ఉండి, ఊడల మర్రిని తలపిస్తుంది.



బెలూం గుహలు కర్నూలుకు 109 కిలోమీటర్లు, హైదరాబాద్కు 336 కిలోమీటర్లు, బెంగుళూరుకి కూడా 292 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. నంద్యాలకు 67 కిలోమీటర్లు, తాడిపత్రికి 32 కిలోమీటర్లు, జమ్మలమడుగుకు 47 కు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. బెలూం గుహలు చేరుకోవాలి అంటే కర్నూలు, నంద్యాల మీదుగా లేదా అనంతపురం జిల్లా తాడిపత్రి మీదుగా లేదా వైఎస్ఆర్ జిల్లా, జమ్మలమడుగు మీదుగా రోడ్డుమార్గం ద్వారా వెళ్లవచ్చు. రైలు ప్రయాణం ద్వారా అయితే తాడిపత్రి రైల్వే స్టేషనులో దిగి, అక్కడినుంచి రోడ్డుమార్గం ద్వారా చేరుకోవచ్చు. బెలూం గుహలు సందర్శించాక సమీపంలోని యాగంటి, బుగ్గ క్షేత్రాలను కూడా సందర్శించవచ్చు.

**సమీప ప్రాంతాలు :** బెలుం గుహల సమీపంలో కొలిమిగుండ్ల లక్ష్మీనరసింహ స్వామి గుడి అనే సందర్శక ప్రదేశం ఉంది. ఇది చుట్టూ మెట్లతో నిర్మించిన పాలరాతి కట్టడం.





## విశ్వహిందూ పరిషత్ నూతన కమిటీ ఎన్నిక

**కౌతాళం, ఆగస్టు10, ప్రభాతవార్త ;**



మండలకేంద్రమైన కౌతాళంలోని త్రిలింగేశ్వర దేవసా్థనంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ నూతన కమిటీలో భాగంగా జిల్లా ఉపాధ్యక్షులు భీమిరెడ్డి, జిల్లా కార్యదర్శి హనుమంతరెడ్డి, ధర్మ ప్రచార సంయుక్ సీతారాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. సలహాదారులు మారుతిమోహన్, విశ్వహిందూ పరిషత్ మండలాధ్యక్షులుగా చౌదరి బసవరాజు, ఉపాధ్యక్షులుగా బోయ లింగన్న, తొంతనాల్ చంద్ర, కార్యదర్శిగా వడ్డే పరమేష్, సహాయ కార్యదర్శిగా బెస్త నాగరాజు, కోశాధికారిగా మంగలి శివరాజు, సత్సంగ్ ప్రముఖ, పల్లెద బసవరాజు, భజరంగదళ్ సంయుక్త చాకలి నరేష్, ధర్మ ప్రచార ప్రముఖ్ గా బెస్త ఉమాపతి, గోరక్ష ప్రముఖ బోయ రవి, ప్రచార ప్రసార ్రముఖ అంజి, సేవ్రపముఖ్ కబడ్డీ మమేష్, మందిర అర్చక పరోహితప్రపముఖగా బెస్త రామాంజినేయులు, విషెస్ సంకార సంయుక్‌గా లింగేష్, లక్ష్మయ్య, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మం కోసం, ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలని తీర్మానించారు.

## జొన్నగిరి చెరువు కట్టకు పొంచి ఉన్న ప్రమాదం

**తుగ్గలి,ఆగష్టు 10,ప్రభాతవార్త :**



మండలంలోని జొన్నగిరి చెరువు కట్ట వద్దనున్న నెల్లూరమ్మ దేవాలయం ముందు బాగాన చెరువు కట్ట లోపల భాగం పడిపోయి పగుళ్ళు ఏర్పడి పెద్ద ప్రమాదం పొంచి ఉన్నట్లు సాగునీటి సంఘం అధ్యక్షుడు గుంత రంగడు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ తెలిపారు. ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు చెరువులోకి పూర్తిస్థాయిలో నీరు వస్తుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. అధికారుల నిరక్ష్యం వహిస్తే మాత్రం గ్రామస్తులు ప్రమాదానికి గురికాక తప్పదన్నారు. వెంటనే అధికారులు స్పందించి జొన్నగిరి చెరువు కట్టను పరిశీలించి మరమ్మత్తులు చేయించాలని గ్రామ ప్రజలు కోరారు.

## ఈ యేడాది పంటలు పుష్కలం..

**– మూడు పూల దండలు నలగకుండా ప్రకాశవంతంగా వచ్చాయి – ఆలయ పూజారులు మురళిస్వామి, శ్యామ్‌స్వామి, లక్ష్మీనారాయణస్వామి – పంటల భవిష్యవాణి వినిపించిన ఆలయ పూజారులు – హర్షం వ్యక్తం చేసిన రైతులు, ప్రజలు**

**దేవనకొండ, ఆగస్టు10, ప్రభాతవార్త ;**



ఈ యేడాది పంటలు పుష్కలంగా పండుతాయని, రైతులకు లాభం చేకూరు తుందని మండలంలోని నల్లచెలిమల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పూజారులు మురళి స్వామి, శ్యామ్‌స్వామి, లక్ష్మీనారాయ ణస్వామి తెలిపారు. శనివారం రాత్రి స్వామివారి ఆలయంలో మూడు గన్నేరు పూల దండలకు పూజలు చేసి కొండ చరియల మధ్యలోని కొలనులో వదలగా ఆదివారం ఆ పూల దండలు కిందకు వచ్చాయని వారు తెలిపారు. మొదటి పూల దండ ఒక రెమ్మ నలిగిపోయినప్పటికీ ఎర్ర రేగడి పంటలు బాగా పండుతాయని, రెండో పూల దండ బాగా రావడంతో నల్లరేగడి పంటలు బాగా పండుతాయని, మూడో పూల దండ కూడా బాగా రావడం జరిగిందన్నారు. ఈ యేడాది పంటలు బాగా పండితే రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉండొచ్చని తెలిపారు. పంటల భవిష్యవాణిని వినేందుకు భక్తాదులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భవిష్యవాణి విన్న రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## వర్షం వస్తే మోటర్లతో నీటిని తోడాల్సిందే

**చాగలమర్రి, ఆగష్టు 10, ప్రభాతవార్తః**



స్థానిక మేజర్ గ్రామ పంచాయితీ అయిన చాగలమర్రి పట్టణంలోని ఓ కాలనీలో వర్షం వస్తే కాలనీ జలమయం కావడంతో నీటిని మోటర్‌ను పక్కకు తోడాలి ్సన పరిస్థితి ఏర్పడుతుంది. పెద్దమకానం నుండి హైస్కూల్‌కు వెళ్లె అహోబిలం మెయిన్‌రస్తాలో అనుకొన్న ఉన్న పొట్టు అమీర్ కాలనీలో వర్షం వచ్చినప్పుడల్లా నీరు కుంటలా మారుతుంది. గతంలో ఆ రోడ్డు తగ్గుగా ఉండడం వల్ల నీరు సాఫీగా పోయేది ఇప్పుడు సిమెంట్ రోడ్డు ఎత్తులేపడం వల్ల నీరు కాలనీలోనే అగి చాల ఇబ్బందులు పడుతున్నామని ఆ కాలనీ వాసులు తెలిపారు. అధికారులు ప్రత్యామ్నాయంగా వెంటనే చర్యలు చేపట్టి ఒక కాల్వను ఏర్పాటుచేసి నీటిని బయటకుపోయే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. వర్షం వచ్చిన ప్రతిసారి ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు.

## కోసిగి ఎల్లమ్మ సన్నిదిలో సినీ విలన్ విక్రమ్ గౌడ్

**– సినీ నటుడిని చూసేందుకు ఎగబడిన జనం..**

**కోసిగి, ఆగస్టు 10, ప్రభాతవార్త :**



సినిమాలో విలన్‌గా నటించిన విక్రమ్ గౌడ్ ఆదివారం కోసిగి రేణుకా ఎల్లమ్మ సన్నిదిలో అమ్మవారిని దర్శించుకున్నాడు. విక్రమ్‌గౌడ్ తనకుటుంబంతోకలసి కోసిగిలోని రేణుకా ఎల్లమ్మను దర్శించు కున్నారు.. ప్రతి సంవత్సరం ఇదే శ్రావణ మాసంలో కోసిగిలోని రేణుక ఎల్లమ్మను, ఉరుకుంద ఈరన్నస్వామిని, అలాగే మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకుంటున్నట్లు చెప్పారు.. తన ఇంటి దైవమైన శ్రీ రేణుకా ఎల్లమ్మ కృషతో తానుసుమారు 200 చలన చిత్రాల్లో నటించినట్లు చెప్పారు.. ఇందులో దాదాపు అని ్న కూడా విలన్ పాత్రలేనన్నారు..ఈ సినిమాలకు సంబందించి వరుణ్‌తేజ నటించిన గద్దలకొండ గణేష్ చిత్రంతో తనకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు.. ఇక సినిమాలతోపాటు జీ తెలుగు, జెమినీ, ఈటీవీలలోవచ్చే సీరియల్స్‌లో కూడా నటించడం జరుగుతోందన్నారు..ముఖ్యంగా ఈ సీరియల్స్ నుంచే ఎక్కువ గుర్తింపు వస్తుందన్నారు..రాబోయే రోజుల్లోమరిన్ని చిత్రాలు, సీరియల్స్‌లలో నటించి అభిమానుల అభిమానాన్ని చాటుకున్నానన్నారు.. ఈ సందర్భంగా సిని నటులు విక్రమ్ గౌడ్ కోసిగికిరావడంతో యువకులు ఫోటోలు దిగేందుకు ఎగబడ్డారు..ఈయన వెంట సీనియర్ ఎన్‌టిఆర్ అభిమాని డీలర్ నరసన్న, బాలకృష్ణ అభిమానులుగ్యాలెం వీరేష్, శ్రీనివాసులు, వీరారెడ్డి, ఉప్పలపాటి అర్జున్, ఉన్నారు..

# వైసీపీ బాటలోనే కూటమి ప్రభుత్వం

– స్మార్ట్‌మీటర్లను అడ్డుకుందాం.. ప్రజాసంఘాలు



**పాములపాడు రూరల్, ఆగష్టు 10, ప్రభాతవార్తః** గత వైసీపీ ప్రభుత్వం 9 సార్లు కరెంటు చార్జీలు పెంచి రాష్ట్ర ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం వేసిందని నాడు ప్రతిపక్షంగా ఉన్న టిడిపి పార్టీ నాయకులు టిడిపి అధికారంలోకి ఎలాంటి కరెంటు బిల్లులు పెంచమని స్మార్ట్‌మీటర్లు బిగిస్తే పగల గొట్టమని చెప్పిన నాయకులు నేడు వైసీపీ బాటలోనే విద్యుత్‌చార్జీలు పెంచి స్మార్ట్‌మీటర్లు బిగిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నాగేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాములపాడు మండలంలో స్మార్ట్‌మీటర్లపై ప్రచారజాత నిర్వహించారు. ఈజాతను ఎం నాగేశ్వర్‌రావు ప్రారంభించారు. జాతను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నాగేశ్వర్‌రావు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుధాకర్‌లు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అధాని కంపెనీ 20 సంవత్సరాలు పాటు 7 వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకొని గత ప్రభుత్వ పెద్దలకు రూ.1750 కోట్లు లంచాలు ఇచ్చి ఒప్పందం చేసుకుందని ఆమెరికా కోర్టులో సాక్ష్యధారాలతో కేసు నమోదు అయిం దన్నారు. ఈవిషయంపై ప్రస్తుత ఆర్థికశాఖమంత్రి హైకోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. ప్రజలపై రూ.1.20 లక్షల కోట్ల భారం పడు తుందని చంద్రబాబు నాయుడు కూడ అనాడు స్వేతపత్రం విడుదల చేయడం జరిగిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక వాటిపై కనీసం విచారణ చేపట్టకుండా అధాని ఒప్పందం ప్రకారమే యూనిట్ రూ.4.60పైసల చొప్పున 20 సంవత్సరాల పాటు సాగించేందుకు ఒప్పందాలు చేసుకుందన్నారు. ప్రస్తుతం స్మార్ట్ మీటర్ల బిగిస్తే సెల్‌ఫోన్‌తరహాలో ముందుకు కరెంట్ రీచార్చ్ చేసుకోవాలి ్స ఉంటుందని ఈపద్దతి వద్ల బడా కంపెనీలకు రూ.23 లక్షల కోట్లు అడ్వాన్స్ రూపంలో జనం డబ్బుపోతుందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక సర్దుబాటు చార్జీల పేరుతో వివిధ రూపాల్లో జనంపై భారం మోపు తుందన్నారు. నాడు బాదుడే బాదుడు అన్నా వారు నేడు ప్రజలపై భారం మోపుతున్నారు. స్మార్ట్ మీటర్లు బిగించకుండా ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో ప్రజలుఅడ్డుకోవాలని వారు పిలుపు నిచ్చారు. రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్ బాలయ్య, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు స్వామన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు మేకల రాజు, ఎస్ఆర్ రమణ, ఎంసి నారాయణలు పాల్గొన్నారు.

## ఘనంగా యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవం

**నందికొట్కూరు, ఆగష్టు 10, ప్రభాతవార్త :**



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో యుటిఎఫ్ నందికొట్కూరు డివిజన్ శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా జెండావిష్కరణ చేశారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ముర్తుజావలి మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ఉపాధ్యాయ సంక్షేమం కోసం అవిశ్రాంత ఉద్యమాలు, అసాధారణ విజాలతో సంఘం ముందుకు వెళుతుందన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని సీనియర్ నాయకులు వాసు, వెంకటేశ్వర్లు కోరారు. కొత్త పెన్షన్ పథకం ఎన్‌పిఎస్ యూనిఫైడ్ పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, లోకేష్, మునీంద్ర, వేణు, జగదీష్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించండి

**: హోళగుంద పీహెచ్సీ డాక్టర్ న్యూటన్**

**హోళగుంద, ఆగస్టు10, ప్రభాతవార్త ;**



9 ఏళ్ళ లోపు పిల్లలందరూ నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని పిహెచ్సి డాక్టర్ న్యూటన్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వలన ఏలాంటి ప్రమాదం ఉండదు, చిన్నారుల్లో శారీరక మానసిక ఏదుగుదల పెరుగుతుంది, రక్తహీనతను నియంత్రిస్తుంది, పోషకాహార ఉపయోగాలను మెరుగుపరుస్తుంది, ఏకాగ్రత, నేర్చుకోగల సామర్థం పెరుగుతుందన్నారు కావున ఆగస్టు 12వ తేదీ మంగళవారం అంగన్వాడి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో తోపాటు కళాశాల విద్యార్థులకు అందరికి తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని వారు సూచించారు.

## విద్యుత్ తీగ తెగి బర్రె, రెండు పందులు మృతి

**– ఆర్థికంగా నష్టపోయిన యజమానులు – ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి**

**గడివేముల, ఆగస్టు10, ప్రభాతవార్త ;**



విద్యుత్ తీగ తెగి బర్రెగొడ్డు, రెండు పందులు మృతిచెందిన సంఘటన మండలకేంద్రమైన గడివేములలో ఆదివారంనాడు చోటు చేసుకుంది. బాధితురాలు రంగమ్మ తెలిపిన వివరాల మేరకు.... గడివేములలోని షాదిఖానా దగ్గర బర్రెగొడ్డు, రెండు పందులపైన విద్యుత్ తీగ తెగి పడడంతో అక్కడికక్కడే మృతిచెందాయని తెలిపారు. బర్రెగొడ్డు విలువ దాదాపు రూ.80 వేలు దాకా ఉందని, నష్టం వాటిల్లిందని వాపోయారు. అలాగే రెండు పెద్ద పందులు మృతిచెందగా వాటి విలువ దాదాపు రూ.40 వేలు నష్టం వాటిల్లిందని సంబంధిత యజమానులు వాపోయారు. నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం తక్షణమే సాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సాయిధ బలగాలతో కవాతుప్రతి ఒక్క పండగను ప్రశాంతంగా జరుపుకోండి

**హోళగుంద, ఆగస్టు10, ప్రభాతవార్త ;**



మండల కేంద్రమైన హోళగుంద లోని ఈ బీసీ కాలనీ బస్టాండు తదితర ప్రాంతాల్లో కేంద్ర సాయిద బలగాలు పోలీస్ సిబ్బందితో కవాతు చేపట్టారు ఈ కార్యక్రమం కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పత్తికొండ డి.ఎస్.పి వెంకట్రామయ్య అధ్యక్షతన ఆలూరు సిఐ ఆలూరు ఎస్సై మహబూబ్ బాషా ఆధ్వర్యంలో చేపట్టినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమం రారన్న పండగలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మేమున్నామని భరోసా కల్పించేందుకు కవాతు చేపట్టామని వారు తెలిపారు

## యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**–ఎస్ఐ సురేష్‌బాబు**

**పాములపాడు రూరల్, ఆగష్టు 10, ప్రభాతవార్త ః**



విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితాలు నాశనమవుతాయని ఎస్ఐ సురేష్‌బాబు అన్నారు. ఆదివారం పాములపాడు మండలంలో తమపిల్లల పట్ల కుటుంబ యజమానులు జాగ్రత్తల పాటించాలని సూచనలు చేశారు. డ్రగ్స్‌కు పిల్లలు అలవాటుపడినట్లయితే వారి జీవితాలు నాశనమవుతాయని వాటిని మొదటి దశలోనే తల్లిదండ్రులు గమనించి మంచిదారిలో నడిపించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రగ్స్‌కు అలవాటుపడితే రోగనిరోధకశక్తి తగ్గి వ్యాధులబారీన పడి కుటుంబానికి బారంగా మారతారన్నారు. ప్రతి విద్యార్థి చదువుకొని ఉన్నతశిఖరాలకు చేరుకోవాలన్నారు. డ్రగ్స్‌ను దూరంగా పెడదాం మంచి సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు.

## పాత పద్ధత్తులకు స్వప్తి పలకక పోతే కఠిన చర్యలు

**కోవెలకుంట్ల, అగస్టు 10, ప్రభాతవార్త :**



పాత నేరాలకు స్వప్తి పలికి సత్ ప్రవర్దనతో మెలగాలి అలా కాక పాత పద్దతిలోనే కొనగితే కఠిన చర్యలు తప్పవని యస్ఐ మల్లికార్జునరెడ్డి హెచ్చరించారు. అదివారము ఉదయం కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ పరిదిలో ఉన్న రౌడీ షీటర్లకు యస్ఐ మల్లికార్జునరెడ్డి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసందర్డబముగా అయన మాట్లాడుతూ గతంలో మీరు రౌడీ షీటర్లుగా ఉన్నారు. ప్రస్తుతము కూడా అలాగే ఉంటే చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. జూదర్లు అరెస్టు 14600 స్వాదీనముకోవెలకుంట్ల పట్టణంలోని సంతపేటకు వెళ్లు రస్తాలో పేటా అడుతున్నారని సమాచారము రావడముతో దాడి చేశామని చెప్పారు. ఇందులో 4 వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 14600 నగదును స్వాదీనము చేసుకున్నామని చెప్పారు. మరో 6 మంది తప్పించుకుని పారి పోయారని యస్ఐ చెప్పారు.

## మైపర్‌లో ముగిసిన జాబ్ మేళా

**కర్నూలు విద్య, ఆగష్టు 10, ప్రభాతవార్త ః**



కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు ఆదివారం ఆరబిందో ఫార్మసీ కంపెనీ వారిచే జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఇందులో బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, బిఎస్సీ, డిప్లొమో పూర్తి అయిన విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ పొజిషియన్లకు ఎంపిక నిర్వహించడం జరిగింది. ఎంపికైన వారికి అఫర్ లెటర్ అందజేయడం జరిగింది. ఈసందర్భంగా మైపర్ ఫార్మసీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ విద్యార్థులందరు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మైపర్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం 100 శాతం ప్లేస్‌మెంట్ ఇస్తున్నామని దీని ద్వారా మాయొక్క విద్యార్థులకే కాకుండా నగరంలోని అన్ని కళాశాలల విద్యార్థులకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కోదాడ మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ డాక్టర్ రాజ్‌కుమార్, ప్లేస్‌మెంట్ అఫీసర్ కాకర్ల ప్రశాంత్‌కుమార్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుడు మృతి

**చాగలమర్రి, ఆగష్టు 10, ప్రభాతవార్త ః**



స్థానిక మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రభుత్వ పారిశుద్ధ్యకార్మికులు ఎగ్గొని ఓబులేసు (42) అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మేజర్ గ్రామ పంచాయితీ కార్యనిర్వాహణ అధికారి తారకేశ్వరీ ఆదివారం ఆళ్లగడ్డ పట్టణంలోని మృతుడి ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రభుత్వ సహాయం కింద రూ.25 వేలు మృతుడి భార్య సలోమికి అందజేశారు.

## ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలి

**–ఎంపీపీ**

**చాగలమర్రి, ఆగష్టు 10, ప్రభాతవార్త ః**



గ్రామాల్లో సర్పంచ్‌లు గ్రామాభివృద్ధి చేసేందుకు 15వ ఆర్థిక సంఘం నిధులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని మండల అధ్యక్షుడు వీరభద్రుడు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశభవనంలో ఎంపీపీ వీరభద్రుడు అధ్యక్షతన ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి పలుశాఖల అధికారులు హాజరయి వారి వారి పురోగతిని చదివి వినిపించారు. తమ గ్రామంలో ఎనో ్నస ంవత ్సరాల నుండి విద్యుత్ సమస్యపై ఎంపీటిసిలు నరసింహులు, లక్ష్మీరెడ్డి, సర్పంచ్‌లు దస్తగిరిరెడ్డి, విద్యుత్ ఏఈ రమణయ్యను నిలదీశారు. అనంతరం ఎంపీపీ వీరభద్రుడు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కావడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పెరుగుపరిచి ప్రజలు సీజనల్‌వ్యాధుల బారీనపడకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అదేశించారు. ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయకపోవడంలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందనిగ్రామాల అభివృద్ధిని దృష్టిలో వుంచుకొని వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. ఎంపిటిసిలకు ఎన్నోనెలల నుండి గౌరవ వేతనం ఇవ్వలేదని వాటిని కూడ మంజూరు చేయాలన్నారు. అధికారులు, సర్పంచ్‌లు,ఎంపీటిసిలు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మండల ఉపాధ్యక్షులు ఆశీర్వాదమ్మ, ముల్లా రఫీ, తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎంఈవో అనురాధ, ఎఈలు కొండారెడ్డి, రమణయ్య, నవీన్, పశువైద్యాధికారి సాయి బాబా, ఎంపీడీవో తాహేర్ ఉశేన్, ఈవో తారకేశ్వరీ, ఏపీవో కాశీం, ఏఈవో రేవతి, రాఘవకుమారి, సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి, ఎంపిటిసిలు, సర ్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల నూతన కమిటీ ఏర్పాటు

**హోళగుంద, ఆగస్టు10, ప్రభాతవార్త ;**



మండల కేంద్రమైన హోళగుంద లోని గ్రామీణ వైద్యుల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని డాక్టర్ తిప్పయ్య రామాంజనేయులు తెలిపారు ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ మండల అధ్యక్షుడిగా డాక్టర్ రామాంజనేయులు ని, ఉపాధ్యాయుడిగా డాక్టర్ రంగస్వామి కార్యదర్శిగా డాక్టర్ శరణప్ప సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ వెంకటరామ్ రెడ్డి కోశాధికారిగా డాక్టర్ రుద్రప్ప ఉప కోశాధికారిగా డాక్టర్ ఆసిఫ్ ని ,కార్యవర్గ సభ్యులు డాక్టర్ చంద్రశేఖర్ ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాసిండాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ వీరేష్, డాక్టర్ శేషయ్య, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రుద్రయ్య, డాక్టర్ రాము లను వివిధ గ్రామల నుండి వచ్చిన మరియు మండలం లో ని గ్రామీణ వైద్యుల సమక్షములో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు ఈ సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్క డాక్టర్లకి పేరుపేరునా గ్రామీణ వైద్యులందరికీ మండల అధ్యక్షులు రామాంజనేయులు ధాన్యవాదాలు తెలిపారు.

## నేడు వెల్దుర్తి సిహెచ్‌సిలో గర్భిణీలకు వైద్యసేవలు

**వెల్దుర్తి, ఆగస్టు10, ప్రభాతవార్త :**

స్థానిక సిహెచ్‌సిలో గర్భిణీలకు ప్రతి నెల9వ తేదిన వైద్యసేవలు అందిస్తుడం జరుగుతుంది. అయితే ఈనెల9న శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉందని విద్యుత్‌శాఖ అధికారులు తెలపడంతో ఈనెల11న సోమవారం వైద్యసేవలు అందించనున్నట్లు వెల్దుర్తి సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక ్టర్.బాలచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ గర్భిణీలకు అన్ని రకాల వైద్యపరీక్షలు నిర్వహించి తగు సూచనలు,సలహాలతో పాటు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. తగిన మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అన్నా చెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ల ప్రతీకనే రాఖీ పౌర్ణమి..

**– దేవనకొండలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు**

**దేవనకొండ, ఆగస్టు10, ప్రభాతవార్త ;**



అన్నా చెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ల ప్రతీకనే రాఖీ పౌర్ణమి అని దేవనకొండకు చెందిన రాజేశ్వరి, మల్లిక, కిరణ్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం రాఖీ పౌర్ణమి వేడుకల్లో భాగంగా కిరణ్‌కు అక్క రాజేశ్వరి, చెల్లెలు మల్లిక రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతియేటా రాఖీ పౌర్ణమి వేడుకలను తాము ఘనంగా నిర్వహించు కుంటామన్నారు. తమ సోదరుడు కిరణ్‌కు రాఖీ కట్టడం సంతోషంగా ఉందన్నారు. తమ తమ్ముడు ఎక్కడున్నా రాఖీ పౌర్ణమి రోజున రాఖీ కట్టేందుకు తాము సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి విశిష్టతను వారు వివరించారు.

## థాంక్యూ సీఎం సార్ ప్రోగ్రాముని జయప్రదం చేద్దాం

**: పాలకవీటి విజయ కుమార్, ఉమ్మడి కర్నూలు జిల్లా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్**

**కర్నూల్ హాస్పిటల్, ఆగస్టు10, ప్రభాతవార్త ;**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణులకు సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరిగింది, ఈ సందర్భంగా కర్నూలు, పాణ్యం కోడుమూరు, డోన్, నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె, ఎమ్మిగనూర్,ఆదోని, ఆలూరు పత్తికొండ, ఆత్మకూరు, మంత్రాలయం, బనగానపల్లె నియోజవర్గాల నాయి బ్రాహ్మణ అధ్యక్షులు, మరియు సంఘం పెద్దలు అందరూ ఐక్యమతంగా 12వ తారీకు జరిగే థాంక్యూ సీఎం ప్రోగ్రాం నీ మేళా తాళాలతో, ఘనంగా మన గౌరవనీయులైన శ్రీ, సీఎం. నారా చంద్రబాబు నాయుడు సార్ గారి చిత్రపటానికి సెలూన్ షాపుల యందు పాలాభిషేకం చేసి, కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది,

## యువత సన్మార్గంలో నడిచినప్పుడే అనుకున్న ఆశయాలు నెరవేరుతాయి

**– విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ జి.ప్రవీణ్**

**ఆదోనిలీగల్, ఆగస్టు10, ప్రభాతవార్త ;**



ప్రస్తుత సమాజంలో యువతీ, యువకులు సన్మార్గంలో నడిచి, క్రమశిక్షనతో బాధ్యతగా ముందుకు సాగినప్పుడే జీవితంలో అనుకున్న ఆశయాలు, ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఆదోని మండిగిరి బాలయేసు కథోలిక చర్చి విచారణ గురువు డీన్ ఫాదర్ గొడుగునూరు ప్రవీణ్ అన్నారు. ఆదివారం ప్రపంచ యువత దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్చిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించి తమ బిడ్డలు జీవితంలో ముందుకు సాగాలన్నారు. ఇహలోక సంపదలను చూసి మురిసిపోకుండా మీ హృదయాన్ని దేవునియందు ఉంచాలన్నారు. మోసపూరిత ఈ లోకంలో బానిసలుగా బతకకుండా దేవుని యొక్క వారసులుగా జీవించాలన్నారు. ఈ ప్రపంచం రంగుల వలయం లాంటిదని, రంగులు చూసి మోసపోకుండా మంచి, చెడులను తెలుసుకుని జీవితంలో ముందుకు సాగాలన్నారు.

# మేడిపల్లి విజయరాజు అవుట్.. శ్రీవాణి ఇన్..!

- కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం నుంచి బదిలీపై ఉరుకుందకు శ్రీవాణి...
- ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానం నుంచి కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానానికి ఈవో మేడిపల్లి విజయరాజు బదిలీ...
- గతంలో ఐదు సంవత్సరాలు ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానంలో వివిధ హోదాల్లో పనిచేసిన శ్రీవాణి
- బాధ్యతలు చేపట్టిన శ్రీవాణి



**కౌతాళం, ఆగస్టు10, ప్రభాతవార్త;**
రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒక్కటైన ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానానికి డిప్యూటీ కమిషనర్‌గా శ్రీవాణి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈమె కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం నుంచి బదిలీపై ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానానికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న మేడపల్లి విజయరాజు కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ శ్రీవాణి మాట్లాడుతూ తాను గతంలో ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానంలో వివిధ హోదాల్లో పనిచేయడం జరిగిందన్నారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, వసతుల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. ఇక్కడ పనిచేసిన మేడిపల్లి విజయరాజు పలు అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటూ బదిలీకి గురైనట్లు తెలిసింది.



# యూరియా కొరత తీర్చి రైతులను ఆదుకోవాలి

- వ్యవసాయ అధికారులను డిమాండ్ చేసిన వైసీపీ జిల్లా ఆర్‌టీఐ విభాగ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు

**ఆలూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త;**
జిల్లాలో మారుమూల ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గంలో రైతులకు ఎంతగానో అవసరమైన యూరియా కొరత అధికంగా ఉందని, యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని వైసీపీ జిల్లా ఆర్‌టీఐ విభాగ జిల్లా ఉపాధ్యక్షుడు మొలగవల్లి కొట్టాల రాజు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో రైతులకు సరిపడా యూరియా లేదన్నారు. ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద, హాలహర్వి, దేవనకొండ, ఆస్పరి, చిప్పగిరి మండలాల్లో ప్రస్తుతం రైతులు వరి, పత్తి, ఉల్లిగడ్డ పంటలను సాగు చేస్తున్నారని, వరి సాగుచేసిన రైతులకు అధిక మోతాదులో యూరియా ఆవశ్యకత ఉంటుందన్ననరు. కానీ రైతులు అవసరానికి సరిపడా యూరియాను అందించడం లేదన్నారు. దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఈ విషయాన్ని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి దృష్టికి తీసుకెళ్లి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.ప్రసాద్, రంగముని, విజయ్‌కుమార్, జైపాల్, గోపాల్ మోసి, శాంతరాజు, రమేష్, మల్లయ్య పాల్గొన్నారు.



## ఉరి పోసుకుని వ్యక్తి అత్మహత్య



**కోవెలకుంట్ల , అగస్టు 10,ప్రభాతవార్త**
కోవెలకుంట్ల పట్టణంలోని యల్‌యం కాంపౌండులోఉరి పోసుకుని వ్యక్తి అత్మహత్యచేసుకున్నట్లు యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. అయన తెలిపిన సమాచారము మేరకు కోవెలకుంట్ల పట్టణంలోని యల్‌యంకాంపౌండు నందు నివాసముంటున్న అశోక్ అనే వ్యక్తిఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి పోసుకుని అత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. కుటుంబ సలహాలే అత్మహత్యకు కారణము అని తెలుస్తోంది. మృతుడుతమ్ముడు ప్రశాంతు ఇచ్చిన పిర్యాదు మేరకు కేపు నమోదు చేసినట్లుయస్ఐ చెప్పారు.

## రూ.80 లక్షలతో.. శ్రీశ్రీశ్రీ బాలాంజనేయస్వామి ఆలయం నిర్మాణం



**మిడుతూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చెరుకుచెర్ల బాటకు అత్యంత సమీపంలో దాతల సహాకారంతో దాదాపు రూ.80 లక్షలతో శ్రీశ్రీశ్రీ బాలాంజనేయస్వామి నూతన ఆలయ నిర్మాణపు పనులు శరవేగంగా సాగుతున్నాయి. గతంలో రహదారి ప్రక్కన కొలిచేవారికి కొంగుబంగారంలా వెలసిన శ్రీశ్రీశ్రీ బాలాంజనేయస్వామి భక్తులచే పూజలు అందుకునేవారు. స్వామి ఆలయ నిర్మాణానికి పొలంలో దాత స్థలం ఇవ్వడంతో ఆలయ నిర్మాణానికి ఆరుద్ర రంగస్వామి, బజారన్న యాదవ్ అనే వ్యక్తులు ముందుకు వచ్చి దాతల సహాకారంలో నూతన ఆలయ నిర్మాణం చేపట్టారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు భక్తులు స్వచ్ఛంధంగా ఇచ్చే విరాళాలతో వారి పర్యవేణలో నిర్మాణం జరుగుతున్నదని, త్వరలోనే స్వామివారి ఆలయ నిర్మాణం పూర్తి అవుతుందని వారు తెలిపారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

- రూ.14,500 నగదు, పేక ముక్కలు స్వాధీనం
- కేసు నమోదు చేసిన ఎస్ఐ విజయ్‌కుమార్

**మంత్రాలయం, ఆగస్టు10, ప్రభాతవార్త;**
మండలంలోని మాధవరం గ్రామంలో పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ ఆదివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు... మాధవరం గ్రామానికి చెందిన మంగళి నరసింహులు, మంగళి రమేష్, నరసింహులు, నాగరాజు తదితర సుమారు 10 మంది విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.14,500 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. అక్రమంగా ఎవరైనా పేకాట ఆడినా, అక్రమ మద్యం సరఫరా చేసినా ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## శివపద సంకీర్తనోత్సవం




**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు 10, ప్రభాతవార్త**
శ్రావణమాసోత్సవాలలో భాగంగా దేవస్థానం ఆదివారం శివపద సంకీర్తనోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఆలయ దక్షిణమాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో ప్రముఖ ప్రవచన కర్త బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ రచించిన శివపథం, సంకీర్తనలను ప్రముఖ నేపథ్య గాయకులైన శ్రీ నిహాల్ బృందం అలాపించడం జరిగింది. ఈ కార్యక్రములో ముందుగా జ్యోతిప్రజ్వాలన చేయబడింది. ఈ సందర్భంగా కార్యనిర్వహాణాదికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరిపించాలనే భావనతో దేవస్థానం నిత్య కళారాధనగా ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుందన్నారు. హరికథ, సంప్రదాయనృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని, గాత్రకచేరి లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయనా న్నరు. కాగా ఈనాటి సంకీర్ణన కార్యక్రమములో నేపథ్యగాయకులైన నిహల్ బృందంలోని ప్రసాద్, కార్తిక, తన్విశ్రీ, శృతి ఆయా సంకీర్తలను ఆలాపిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మృదంగ సహాకారాన్ని టి.పి. బాలసుబ్రహ్మణ్యం మరియు వయోలిన్ సహాకారిన్ని కౌండిన్య అందించారు.

# అంత్యక్రియలకు.. నది దాటాల్సిందే..!

**ఆళ్లగడ్డ, ఆగస్టు 10, ప్రభాతవార్త:**
ఆళ్లగడ్డమండల పరిధిలోని జి జంబులదిన్నెలో స్మశాన వాటికికకు సరైన మార్గం లేకపోవడంతో గ్రామంలో వ్యక్తి మృతిచెందితే అంత్యక్రియలకు వంకుల నది దాటాల్సిందే. వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న నదిలో సంకలవరకు వస్తున్న నీటిలో శవపేటికను మోస్తు నది దాటి వెళ్లాల్సిన పరిస్థితి చాల భయాందోళన కలిగిస్తుంది. గ్రామానికి షాజహాన్ అనే యువకుడు ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు శనివారం చనిపోయాడు. ఆదివారం మృతుని అంత్యక్రియలు నిర్వహించడానికి స్మశాన వాటికకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో శవపేటికను మోస్తు ఉధృతంగా ప్రవహిస్తున్న వకుల నది దాటుటకు దాయాదులు బంధువులు చాల అవస్థలుపడి అంత్యక్రియలు నిర్వహించారు. ప్రభుత్వం స్పందించి స్మశాన వాటికి సరైన దారిని ఏర్పాటు చేయాలని మృతుని బంధువులు కోరారు.



## మాళమల్లేశ్వరస్వామి సన్నిధిలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి, యువ నాయకుడు

- ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు కృషి
- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

**ఆలూరు, ఆగస్టు10, ప్రభాతవార్త;**
ఆలూరు నియోజకవర్గంలోని దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి వారిని ఆదివారం ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, యువ నాయకులు గిరిమల్లేష్‌గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి ఆశీస్సులు అందరికీ కలగాలని మొక్కుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ సుపరిపాలనతో ప్రజలందరూ సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా, కులమతాలకు అతీతంగా అందుతున్నాయన్నారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగు, తాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, తాలూకా స్థాయి నాయకులు, డీసీ చైర్మన్లు, ఎంపీటీసీలు, టీఎన్ఎస్ఎఫ్, ఎంపీటీసీలు, అభిమానులు పాల్గొన్నారు.





# జో లాలి.. జో లాలి..!

- భక్తి పారవశ్యం మార్కండేయ స్వామి ఊంజల సేవ..
- తుంగభద్ర జలాలతో స్వామికి అభిషేకం..మహామంగళ హారతి..





**కోసిగి, ఆగస్టు 10, ప్రభాతవార్త**
శ్రావణ మాసం ఉత్సవాల్లో భాగంగా శ్రీ మార్కండేయ స్వామికి భక్తులు ఊంజల సేవను చేపట్టారు.. ఊయలలో పెట్టి ఊపుతూ జోల పాటలు పాడుతూ తమ భక్తిని చాటుకున్నారు..కోసిగిలో వెలసిన పద్మశాలి కుల బాంధ్యవుల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త మార్కండేయ స్వామికి ఆదివారం విశేష పూజలుచేపట్టారు.. ఈ సందర్భంగా ఆలయ అర్చఉలు వీరేష్ స్వామి, వేదపండితులు ఆదోని వెంకటేష్ శాస్త్రి, రామచంద్ర శాస్త్రిల ఆధ్వర్యంలో తుంగభద్ర జలాలతో అభిషేకం, రుద్రాభిషేకం, పంచామృతాభిషేకంతో పాటు వెండి కవచ ఆలంకరణ, మహామంగళ హారతి ఇచ్చి విశేష పూజలు చేసారు.. అయితే అంతకు ముందుగాశ్రీ మార్కండేయ స్వామి వారి ఆలయంలో గోమాత పూజ, గణపతి, నవగ్రహ పూజలు చేపట్టారు..ఇందుకు సంబందించి పద్మశాలి కుల బాంధవ్యులుఅశేషంగా పాల్గొని స్వామి వారిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు.. అనంతరం శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి పవిత్ర విగ్రహాన్ని ఊయలలోఉంచి ఊంజల సేవా కార్యక్రమం చేపట్టారు.. ఆలయ కమిటీ తరుపున వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసారు..సోమవారం తెల్లవారుజామునే సాంప్రదాయ బద్ధంగా తెల్లవారక ముందే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.. అనంతరం సాయంత్రం వేళల్లో ఉత్సవ మూర్తినిప్రత్యేక రథంలో కొలువుంచి పురవీధుల గుండా ఊరేగిస్తారు.. ఈ ఊరేగింపుకు ముందుగా మహిళలు ప్రమిదాలు వెలిగించుకుని కలశాలలో పెట్టుకుని స్వామి వారి రథోత్సవంకు స్వాగతం పలుకుతారు..ముఖ్యంగా ఈ రథోత్సవం సందర్భంగా మేళ తాళాలతో ఊరేగిస్తూ తమ భక్తిని చాటుకుంటారని ఆలయ కమిటీ బృందం తెలిపారు..కావున ఈ రథోత్సవంలో భక్తులు అత్యధికంగా పాల్గొని స్వామి వారి రథోత్సవపు ఊరేగింపును విజయవంతం చేయాలని ఆలయ కమిటీ తెలిపింది..



# శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు,10ప్రభాతవార్త**
లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## ఎమ్మిగనూరు.. సొసైటీ చైర్మన్‌గా.. గౌస్ పీరా

**ఎమ్మిగనూరు రూరల్ ఆగస్టు 10 ప్రభాతవార్త :**



ఎమ్మిగనూరు సొసైటీ చైర్మన్ గా దూదేకుల గౌస్ పీరా ను, డైరెక్టరలు గా అరేకంటి దేవదాసు ను, జనసేన కరణం రవి కుమార్ ను ఎన్నుకోవడం జరిగింది. కాబ్బటి సామాన్య నాయకులను ఎన్నుకున్నందుకు మా ఎం ఎల్ ఎ బీవీ జయనాగేశ్వర రెడ్డి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు కే టీ వెంకటేష్ లు ఆదివారం ఈ సందర్బంగా మండల అధ్యక్షులు వెంకటేష్ లు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ తెదేపా అంటే బీసీ, ఎస్, ఎస్ టీ, మైనార్టీ ల, బడుగు బలహీన వర్గాల పార్టీ తెదేపా పార్టీ అని ఆయన కొనియాడారు. బీవీ అంటే నమ్మకం నమ్మిన వారికి ఈ రోజు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవులు, కురవ మల్లయ్య కు, నందవరం సొసైటీ చైర్మన్ గా ధర్మపురం గోపాల్ కు, అలాగే ఇప్పుడు గౌస్ పీరాకు ఇచ్చి నిరూపించిన గొప్ప నాయకుడు మా జయ నాగేశ్వర్ రెడ్డి కు ప్రత్యేక ధన్యవాదములు అని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## వల్లూరి జానకి రామయ్య సేవలు మరువలేనివి

- మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి



**కౌతాళంరూరల్, ఆగస్టు10, ప్రభాతవార్త;**
టీడీపీ సీనియర్ నాయకులు వల్లూరి జానకి రామయ్య సేవలు మరువలేనివని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కుంబలనూరు క్యాంపులో టీడీపీ సీనియర్ నాయకులు వల్లూరి జానకి రామయ్య పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ వల్లూరి జానకి రామయ్య పార్టీకి చేసిన సేవలు, పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన అకాల మృతి బాధాకరమన్నారు. ఆయన ఆత్మ శాంతించాలని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య, సీనియర్ నాయకులు అడివప్పగౌడ్, సుబ్రహ్మణ్యరాజు, సింగిల్ విండో చైర్మన్లు అల్లూరి వెంకటపతిరాజు, బోయ మారెప్ప, కురువ వీరేష్, గిరి, ముక్కన్న, యువ నాయకులు సురేష్‌నాయుడు, జనసేన నాయకులు రామాంజనేయలు, మాలపల్లి లక్ష్మయ్య, లక్కే గోవిందు, రాజానంద్, రామన్నగౌడ్, రంగస్వామి, కాకమ మల్లయ్య, కాకమ రామాంజినేయులు, గొట్టయ్య, మహాదేవ, శ్రీధర్, సన్నప్పప, కురువ నాగేష్, బాబు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.